# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 22 మార్చి 2023


## విద్యార్థులకు రాగిజావ అద్భుతమైన పౌష్టికాహారం

### కలెక్టర్ గిరీషా పిఎస్



**రాయచోటి, మార్చి 21 ప్రభాతవార్త :**

జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు మరో పౌష్టికాహారం రాగి జావా అందించే కార్యక్రమం చాలా అద్భుతమైనదని కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు, జగనన్న గోరుముద్ద మరో పౌష్టికాహారం రాగి జావా అందించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి లాంఛనంగా ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఈఓ పురుషోత్తం, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, విద్యార్థులు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటికే సమూల మార్పులు చేపట్టి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతి రోజా రుచికరమైన మెనూతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు వారానికి మూడు రోజులు బెల్లంతో కూడిన రాగిజావను అందించే మంచి కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వీటితో పాటు పిల్లలకు విద్యాకానుక, గోరుముద్ద, బైలింగువల్ టెక్ట్స్‌బుక్స్, 8వతరగతి పిల్లలకు ట్యాబులు పంపిణీ వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. వీటన్నిటిని విద్యార్థులు బాగా సద్వినియోగం చేసుకొని, బాగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.






## సకల శుభాలుకు నాంది ఉగాది

### - ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి, మార్చి 21ప్రభాతవార్త:**

సకల శుభాలకు నాంది ఉగాది అని వైఎస్సార్ సిపి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. షడ్రుతువులు షడ్రుచుల సమచారం ఉగాది అని తెలిపారు. చారిత్రక ప్రకారం బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించినది శాలివాహనశకం ప్రారంభమైనది. శ్రీ మహావిష్ణువు మత్స్యావతరాన్ని ధరించినది, శ్రీరామచంద్రుడికీ పట్టాభిషేకం జరిగినది. ధర్మరాజు కిరీటధారణ చేసినది గాది రోజు నేనని పురాణాలు చెబుచున్నాయన్నారు. తెలుగు, సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిభింబించేలా సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీశోభకృత్ నామ సంవత్సరంలో నూతన రాయచోటి అన్నమయ్య జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని ఆయన అభిలషించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ప్రజలందరూ జీవించాలని కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు శ్రీకాంత్‌రెడ్డి ఉపాది శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులను ఆరోగ్య సంపన్నులను చేయడమే జగనన్న గోరుముద్ద లక్ష్యం

## కలెక్టర్ విజయ్ రామరాజు

### జగనన్న గోరుముద్ద ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగిజావా పంపిణీ

### జిల్లా వ్యాప్తంగా 2,048 పాఠశాలల్లో 1,48,804 మంది విద్యార్థులకు అందనున్న రాగిజావా








**కడప ఎడ్యుకేషన్, మార్చి 21, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను విద్యా, మేధో వికాసంతో పాటు.. పోషక విలువలతో కూడిన ఆహారంతో ఆరోగ్య సంపన్నులుగా చేయడమే "జగనన్న గోరుముద్ద-రాగి జావా" లక్ష్యం అని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. జగనన్న గోరుముద్ద ద్వారా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి స్థానిక విసి హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. రాష్ట్ర ఆహార సలహా మండలి చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు లక్ష్మీదేవిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా.. నూతన రాగిజావా పంపిణీ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా.. 2,048 పాఠశాలల్లో 1,48,804 మంది విద్యార్థులకు అందనుందన్నారు. అందులో 1,621 ప్రాథమిక పాఠశాలలు, 171 ప్రాథమికోన్నత పాఠశాలలు, 256 ఉన్నత పాఠశాలల్లో గోరుముద్ద పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం.. రుచికరమైన "జగనన్న గోరుముద్ద" పథకాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అందించే అనేక రకాల విద్యా సంక్షేమ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఆరోగ్యక వాతావరణంలో.. అపారమైన మేథో సంపత్తిని పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులకు కలెక్టర్ సందేశమిచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటికే సమూల మార్పులు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతి రోజా రుచికరమైన మెనూతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తోందన్నారు. ఐరన్, కాల్షియం లాంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాన్ని నివారించే ఉద్దేశ్యంతో.. వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) బెల్లంతో కూడిన రాగిజావను అందించనుండడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం "జగనన్న గోరుముద్ద" పథకం నాణ్యంగా అందేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. రోజువారీ మెనూ ప్రకారం "గోరుముద్ద" ఆహారాన్ని విద్యార్థులకు రుచి కరంగా తృప్తికరంగా అందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా.. ఇలాగే.. "జగనన్న గోరుముద్ద-రాగిజావా" పథకాన్ని అమలు చేయాలని సంబందిత అధికారులను ఆయన ఆదేశించారు. రాష్ట్ర ఆహార సలహా మండలి చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించే "జగనన్న గోరుముద్ద పథకం" ద్వారా ఏడాదికి రూ.1,824 కోట్లు ఖర్చు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. అదే పథకంలో భాగంగా తాజాగా రాగి జావ సరఫరా కోసం ప్రతిఏటా మరో రూ.86 కోట్లను అదనంగా కలిపి మొత్తం రూ.1,910 కోట్లను పిల్లల పౌష్టికాహార పటిష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోండడం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాఘవరెడ్డి, ఎస్ఎస్ఏ పిఓ ప్రభాకర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






## విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు

### - ఎంపీ మిథున్‌రెడ్డి



**ఓబులవారిపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:**

విద్యతోనే విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సూచించారు. మంగళవారం ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలోని మోడల్ స్కూల్లో నిర్వహించిన స్కూల్‌డే కార్యక్రమానికి ఎంపీ, ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివినప్పుడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మంగంపేట గ్రామ ప్రజల పిల్లలకోసం మోడల్ స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే వచ్చే ఏడాది నుంచి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జగనన్న ప్రవేశపెడుతున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని విద్యార్థు లు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం ఎండీ వెంకటరెడ్డి మాట్లాడుతూ మంగంపేట మోడల్ స్కూలుకు తమ తరుపు నుంచి ఎటువంటి సహాయం అయినా చేసి ప్రభుత్వ నిబంధనల మేరకు అద నపు తరగతి గదులు అన్ని విదాలా విద్యార్థులకు సౌకర్యంగా బస్సులు, విద్యా సామగ్రి అందించి విద్యార్థి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను అలరింపజేశాయి. ఎక్కడైనా పంచాయతీలో ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నారంటే అందులో ప్రొటోకాల్ ప్రథమంగా ప్రథమ పౌరుడు సర్పంచ్‌నే స్టేజీపైకి పిలిచి గౌరవిం చడం ఆనవాయితీ. అయితే మంగంపేటలోనే ప్రభుత్వ ఏపీఎండీసీ మోడల్ స్కూలు ప్రతి ఏడాది లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నా మంగంపేట సర్పం చ్‌ని వేదికపై పిలవకపోవడం విమర్శలకు తావిస్తోంది. సర్పంచ్ సుధాకర్ నేనొక దళిత సర్పంచ్‌ని అని అందుకు పిలవలేదని ఆయన అని ఆవేదన వ్య క్తం చేశారు. రాజ్యాంగ పరంగా పంచాయతీలో సర్పంచ్‌కు సర్వహక్కులుం టాయి. ఈ కార్యక్రమంలో ఏపీఎండీసీ చైర్మన్ తమీం అస్లాం, సబ్ కలెక్టర్ పరాన్ అహ్మద్‌ఖాన్, సీపీవో వెంకటరమణ, రాజంపేట డీఎస్పీ విజయ భాస్కర్‌రెడ్డి, సీఐ విశ్వనాథరెడ్డి, ఎండీవో విజయారావు, తహసీల్దార్ పీర్‌ము న్నీ, సర్పంచ్ మినుకు సుధాకర్, ఉపసర్పంచ్ మదుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హరి, వైసీపీ నాయకులు గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, రమణారెడ్డి, నారాయణరెడ్డి, గల్లా శ్రీనివాసులు, భరత్‌కుమార్‌రెడ్డి బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదివినపుడే ఉత్తమ ఫలితాలు

### - పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి





**బద్వేలు అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి కష్టపడి చదివినపుడే మంచి ఫలితాలు సాధించగలరని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం రత్నం ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రా రెడ్డికి రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం పుష్పగుచ్చాలతో ఆహ్వానం పలికి శాలువా, గజమాలతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివినపుడే మంచి ఫలితాలు సాధించగలరన్నారు. విద్యార్థులు నిజ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక సేవా భావం కూడా కలిగి ఉండాలన్నారు. కష్టపడి చదివి చదువుకున్న పాఠశాలకు, గురువులకు మంచి గుర్తింపు తెచ్చే విధంగా ముందుకు పోవాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం, గోపవరం ఎంఈవో చెన్నయ్య, సి.వి.నాగేశ్వర రావుతో పాటు పలువురు మాట్లాడుతూ విద్యార్థులు అనుకుంటే సాధించలేనిది ఏమీ లేదని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదివిపుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరన్నారు. అనంతరం కడప మైత్రాసనం సాంఘీక సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తలారి బాలరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకునే విధంగా మనోధైర్యంగా ముందుకు పోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లు, బిజెఎస్ఆర్ కళాశాల బైసాని శివశంకర్ రెడ్డి, ఉపాధ్యాయులు విజయకుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రమణ, పాఠశాల హెచ్ఎం సుబ్బయ్య, అకాడమిక్ డీన్ తలారి శ్రీనాధ్, డైరెక్టర్ వాణీ రత్నం మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీకి ఘన సన్మానం :** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికైన యం.వి.రామచంద్రా రెడ్డిని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి ఎమ్మెల్సీగా ఎన్నుకున్న ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు కాలంలో ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు పాటుపడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు. బద్వేలు డివిజన్ అపుస్మా అధ్యక్షులు నాగిరెడ్డి శంకర్ రెడ్డి, జనరల్ సెక్రటరి తలారి రత్నం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో పాటు, సాయి బాబా స్వామి డైరీని అందజేసి వారికి అభినందనలు తెలియజేశారు.






## ఎలాంటి విఫత్తులనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధం కావాలి

### జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్



**కడప, మార్చి 21, ప్రభాతవార్త :**

ఎలాంటి ఊహించని విఫత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు.. ఎన్.డి.ఆర్.ఎఫ్. భద్రతా సిబ్బంది కల్పించే అవగాహన కార్యక్రమాల నిర్వహణకు.. పోలీసు, ఫైర్, రెవెన్యూ.. అన్ని శాఖల అధికారులు సహకరించాలని డిఆర్వో గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని విసి హాలులో ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాండెంట్ శివ కుమార్, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, జిల్లా విఫత్తుల నిర్వహణ శాఖ, జిల్లా చీఫ్ ఫైర్ ఆఫీసర్ జి. వి.ఎస్. రాంప్రకాశ్ లతో కలిసి డిఆర్వో గంగాధర గౌడ్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో విఫత్తుల ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముంద స్తు చర్యలను, మాక్ ఎక్స్ పర్ మెంట్ ద్వారా ప్రజలకు, ఆయా ఉత్పాదక సంస్థలు, ఫ్యాక్టరీల్లో సిబ్బందికి అవగాహన కల్పిం చేందు చేపట్టవలసిన చర్యలపై ఈ సందర్భంగా డిఆర్వో వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర విఫత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు.. జాతీయ విఫత్తుల నిర్వహణ టీమ్ అన్ని జిల్లాల్లో మాక్ ఎక్సర్ సైజ్ నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా.. మన జిల్లాలో కెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్, న్యూక్లియర్ (సి.బి.ఆర్.ఎన్.) ఉత్పాదక ప్రాంతాల్లో హానికర ప్రభావిత అవకాశాలను గుర్తించేందుకు సంబందిత శాఖల అధికారులు, ఫ్యాక్టరీల నిర్వహకులు, సంబందిత ప్రాంతాలతో భాగస్వామ్యం కలిగిన, మెషినరీ, జిల్లా అథారిటీస్, స్థానిక సంస్థలు, సామాజిక స్వచ్ఛంద కార్యకర్తలు, సి.ఏ.పి.ఎఫ్., ఇతర భాగస్వాములతో కలిసి పలు చోట్ల సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు అందుకు సంబంధించి.. నిర్వహణ తేదీలను కూడా తెలియజేస్తామన్నారు.

## విశిష్ట సేవలకు గుర్తింపుగా అర్చకులకు ప్రశంస పత్రాలు

### పండితులకు సన్మానం చేసిన కలెక్టర్



**రాయచోటి, మార్చి 21 ప్రభాతవార్త :**

విశిష్ట సేవలకు గుర్తింపుగా అర్చకులకు కలెక్టర్ గిరీషా పిఎస్ మంగళవారం కలెక్టర్ వారి ఛాంబర్ లో అన్నమయ్య జిల్లాలోని ముగ్గురు అర్చకులకు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ జిల్లా అధికారి సి.విశ్వనాథ్ మాట్లాడుతూ శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినమున పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, విజయవాడ వారి సూచనల ప్రకారం అన్నమయ్య జిల్లాలో విశిష్ట సేవలు అందించిన అర్చకులు వాయల్పాడు మండలం, కురబలకోట బి.మల్లికార్జున్ శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం, మదనపల్లి మండలం బసినికొండ ఎం. వెంకటరమణ శ్రీ కనుమలు గంగమ్మ దేవస్థానం, పీలేరు మండలం పిఎస్ నరసింహన్ శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అర్చకులకు దేవాదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు ఒక్కొక్కరికి రూ.10,116లు సంభావన, శాలువా, మంచి కాటన్ పంచె, కండువా, ఒక బుట్టలో పండ్లు పెట్టి ప్రశంస పత్రాలు కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది అన్నారు. అనంతరం ఉగాది పర్వదినాన పురస్కరించుకొని అర్చకులు కలెక్టర్‌కి ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ జిల్లా అధికారి సి.విశ్వనాథ్, రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి కార్యనిర్వాహక అధికారి రమణారెడ్డి, ముఖ్య అర్చకులు చంద్రశేఖర్ స్వామి, అర్చకులు మల్లికార్జున్, లక్కిరెడ్డిపల్లి గంగమ్మ దేవస్థానం ఈఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**మదనపల్లె, మార్చి 21 ప్రభాతవార్త :**



యూత్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్స వం నిర్వహిం చారు. మంగళవారం ఈ సందర్భంగా డాక్టర్ ఏఆర్‌సురేష్ జిల్లా కోచ్ షేక్‌షఫిలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులతో పోటీపడుతూ రాణించడం శుభపరిణామం అన్నారు. స్పోర్ట్స్ అథారిటి ఆప్ ఏపి యూత్ కరాటే క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్స వం స్థానిక కోటబడిలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మహిళలకు, విద్యార్థినిలకు వివిద క్రీడా కార్యక్రమాలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్య క్రమంలో యూత్ కరాటే కార్యదర్శి మణిసాయి, కరాటే మాస్టర్లు మహేశ్వర్, జోషిత్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌చే జగనన్న గోరుముద్ద

**రామసముద్రం, మార్చి 21 ప్రభాతవార్త:**



మండలంలోని పెద్దకురప్పల్లి పంచా యితీ మాట్లావారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్దకురప్పల్లి పంచా యితీ సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, పాఠ శాల కమిటీ ఛైర్మెన్ రామయ్య చేతుల మీదుగా జగనన్న గోరుముద్దలో భాగంగా మంగళవారం రాగిజావా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జడ్పిటిసి సిహెచ్.రామచంద్రారెడ్డి, ఎంపిపి కుసుమకుమారి,, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు దామోదరం, నారాయణ, సర్దార్ బాషా,రామసముద్రం జడ్పిహైస్కూల్‌లో రాగిజావా కార్యక్రమంను హెచ్‌ఎం హేమలత, స్కూల్ ఛైర్మెన్ జి.రమ్యలు ప్రారంభించారు.

## మిట్స్‌లో వరల్డ్ పాయిట్రిడే

**కురబలకోట, మార్చి 21 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వరల్డ్ పోయిట్రీడే నిర్వ హించారు. కళాశాలకు చెందిన ఇంగ్లీష్ అండ్ పారిన్‌లాగ్వేంజ్ విభాగం వారు విద్యా ర్థులకు పొయిట్రీ ప్రాముఖ్యతను గురించి విభాగాధిపతి డాక్టర్ హమీనా వివరించారు. కవిత్వం బోధనను ప్రోత్స హించడానికి ప్రపంచ వ్యాప్తంగా రచనా సృష్టి, ప్రచురన ప్రోత్స హించాలని దృక్పదంతో వరల్ట్ పొయిట్రీడేను జరుపు కొంటారని ఆమె తెలిపారు. దీనిని పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు ఇంగ్లీష్ కవితా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఉషా, హర్షిత, సాయి, తన్మయిలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ పార్వతి, అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఆరోగ్య మెరుగుకోసం రాగిజావా

**కురబలకోట, మార్చి 21 ప్రభాతవార్త:**



ప్రతి విద్యార్థి ఆరోగ్య మెరుగుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులకు రాగిజావా అందిస్తోందని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. మంగళ వారం కురబలకోట జడ్పిహైస్కూల్‌లో విద్యార్థులకు రాగిజావాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాగిజావా వల్ల పోషకాలు ఉంటాయని తెలిపారు. ఎంఈఓ ద్వారక నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు వారంలో ప్రతి మంగళ, గురు, శనివారం రాగిజావాను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి జ్యోతి, వైస్ ఎంపిపి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ సుజాత, ఎంపిడిఓ దిలీఫ్ కుమార్, హెచ్‌ఎం త్రివేణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో రూ.6లక్షలు నష్టం

**మదనపల్లెక్రైం, మార్చి 21 ప్రభాతవార్త:**



మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీ లో ఓ ఇంటిలో అగ్నిప్రమాదం జరిగి రూ.6 లక్షలు నష్టం వాటిల్లిన సంఘటన మంగళవారం జరిగిం ది. అగ్ని మాపక అధికారులు కథనం మేరకు రామారావుకాలనీకి చెందిన హరిప్రసాద్ కు చెందిన ఇంటిలో మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించాయి ఇంటి లో ఎవరూ లేకపోవడంతో ఇంటిలో నుంచి పొగ బయటకు వచ్చాయి. స్థాని కులు గుర్తించి అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చేలోపు ఇంటిలోని సామాన్లు కాలిపోయాయి. దీంతో రూ.6 లక్షలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు అగ్నిమాపక అధికారు లకు సమాచారం ఇచ్చారు. ఇంటిలో ఉన్న వస్తువులన్నీ కాలిపోయి కట్టుబట్టలతో నిలబ్డామని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో 24న ధర్నా

**రాయచోటి రూరల్, మార్చి 21, ప్రభాతవార్త:**



డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.శ్రీనివాసులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోజు వారి ఆశా వర్కర్ల సమస్యలు పెరుగుతున్నాయని పని భారం పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదని ఆశా వర్కర్ల నియామకాలు ప్రభుత్వమే నిర్వహించాలని అక్రమ తొలగింపులు, వేధిం పులు ఆపాలన్నారు. ఎన్‌సీడీసీడీ సర్వే ఆశా వర్కర్లతో చేయాలని ప్రతి రోజూ జిల్లాలో ఒత్తిడి చేస్తున్నారని కావునా జిల్లాలో స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కోసం 24న జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లాలోని అన్ని పీహెచ్‌సీల ఆశాలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా నాయకు రాలు రమాదేవి, సత్యవాణి, సంగీత, రోజా, జహరాబీ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలు చూసి చలించిన ఎమ్మెల్యే

**జమ్మలమడుగు, మార్చి 21, ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద పెద్ద వృక్షాలు, కరెంటు స్తంభాలతో పాటు తెల్ల కుసుమ, మిరప, మొక్క జొన్న, మినుము పంటలు నేల కొరిగి రైతులకు అపార నష్టం వాటిల్లింది. చేతికొచ్చిన మొక్క జొన్న పంట, మినుము, నువ్వు, కంది, మిరప పంట ఈ వర్షానికి నేల మట్టం కావడంతో అప్పు చేసి పెట్టిన పెట్టుబడి అంతా వరుణుడి పాలైందని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇబ్బందులు పడుతున్న రైతన్నలను పరామర్శించేందుకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని వెంట పెట్టుకొని మండలంలోని శుద్దపల్లె గ్రామ పంట లను పరిశీలించారు. అకాల వర్షం కారణంగా నూర్పిళ్లకు సిద్ధమైన పంట నేలపాలవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి రైతుల పట్ల తన బాధను వ్యక్తం చేశారు. శుద్ధపల్లె గ్రామ రైతులు అంతా ఎమ్మెల్యేను కలిసి కన్నీటితో తమ గోడును విన్నవించుకోగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల తహసీల్దారు జ్యోతి రత్నకుమారి, మండల వ్యవసాయాధికారి ఓబులేసు, ఎస్సై శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకట రమణయ్య, ఆర్ఐ భువనేశ్వరి, జమ్మలమడుగు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెంకట రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ బాలమ్మ, సింగం సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రోగుల వద్ద డబ్బులు వసూలు చేయొద్దు : ఎమ్మెల్యే

**మదనపల్లెక్రైం, మార్చి 21 ప్రభాతవార్త :**



జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ముఖ్యం గా వార్డుల్లో పర్యటించి రోగులను పరామ ర్శించి సేవలపై ఆరా తీశారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ చాంబర్‌లో వైద్యులు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో మెటర్నిటీవార్డు ఆపరేషన్ థియేటర్‌లో రోగి సహాయకుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిం దన్నారు. బాధ్యతగా పనిచేసి ఆసుపత్రికి మంచిపేరు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 15న జిల్లా ఆసుపత్రిలో తంబళ్ళపల్లె మండలం కోసువారిపల్లెకు చెందిన అరుణారెడ్డి మగబిడ్డకు జన్మనిచ్చి డాక్టర్లు సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. వీరివద్ద నుంచి రూ.3వేలు నగదు వసూలు చేశారు. పలుమార్లు సిబ్బందిని దండించినా మార్పు రాలేదని యదాప్రకారం డబ్బులు వసూలు చేస్తూ ఆసుపత్రికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. డబ్బులేనిదే ఆసుపత్రిలో ఎలాంటి పనులు జరగడం లేదని వాపోయారు. డబ్బులు ఇస్తేనే అటెండర్ నుంచి అధికారి వరకు అందరూ పనిచేస్తారని లేకుంటే ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పద్ధతి మార్చుకొని రోగులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలంటూ ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారికి పట్టువస్త్రసాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

**పెండ్లిమర్రి, మార్చి 21, ప్రభాతవార్త:**



కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి పరిధి లోని నందిమండలంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కొండ గంగమ్మ జాతర సందర్భంగా గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి పట్టువస్త్రాలను కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి దంపతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు పండితుల నుంచి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, చావలి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగకు పూలు అధికధరలు

**రామసముద్రం, మార్చి 21 ప్రభాతవార్త :**



హిందువులు పవిత్ర పండగగా భావించే ఉగాది పండగకు బుధవారం జరుపుకోనున్నారు. మంగళవారం పండగ కు అవసరమైన వస్తువులను రామ సముద్రం బస్టాండులోని ప్రజలు, రైతులు కొనుగోలు చేశారు. పండుగకు అవసర మైన కొత్తబట్టలు, మామిడి ఆకులు, పూలు, టెంకాయలను కొనుగోలు చేశారు. చెంబకూరు, ఇతర గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు కొనుగొలు దారులతో కిటకిటలాడాయి. ఎక్కడ చూసినా ఉగాది పండగకు కొనుగోలు దారులు అధికం కావడంతో ట్రాఫిక్ స్థంభించింది. రోడ్డుకు ఇరువైపులా పూలు అమ్ముతుండడంతో కిలో రూ.50లు ధరలు పలికాయి. మామిడిఆకుల, వేపాకు, పూలు అమ్ముకునే వ్యాపారస్థులతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.

## ఎస్ఆర్ఐటీలో వరల్డ్ వాటర్ డే

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 21, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీలో ఇన్‌స్టి ట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ ఎస్ఆర్ఐటి) ఆధ్వర్యంలో మంగళ వారం ముందస్తు వరల్డ్ వాటర్ డే నిర్వహించ డం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.పాండు రంగన్ రవి మాట్లాడుతూ మానవాళికి నీరు చాలా ముఖ్యమైనవని అవసరానికి తగినంత వాడుకోవాలని రానున్న వేసవిలో సుదూర ప్రాంతాల నుంచి నీళ్ల తెచ్చుకోవడం జరుగుతుందని అన్నారు. ఎవరూ నీరు వృథా చేయకుండా ఉండాలని కోరారు. కార్యక్రమం లో బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంక టేశ్వరరెడ్డి, డీన్ డా.సుఖేష్, హెచ్ఓడీ లు, అధ్యాపకులు పాల్గొన్నారు. వరల్డ్ వాటర్ డే సందర్భంగా విద్యార్థులకు ఎస్సే రైటింగ్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

## వేరుశనగలో అధిక దిగుబడులు

**పెండ్లిమర్రి, మార్చి 21, ప్రభాతవార్త:**



ఊటుకూరు కేవీకే ద్వారా జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో భాగంగా సామూ హిక ప్రథమ శ్రేణీ క్షేత్ర ప్రదర్శన ద్వారా వేరుశనగలో కదిరి లేపాక్షి విత్తన రకంతో పాటు సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాలను మరియు నిర్దిష్ట సమయంలో క్షేత్ర సందర్శనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. తద్వారా లబ్ధిదారులు అధిక దిగుబడులు పొందడం జరిగింది. పెండ్లిమర్రి మండలం పరిధి లోని చెన్నంరాజుపల్లి గ్రామంలో చెన్నారెడ్డి పొలంలో క్షేత్ర దినోత్సవం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే సమన్వయకర్త డా.ఎ.వీరయ్య మాట్లాడుతూ కదిరి లేపాక్షి రకం బెట్ట అధిక వర్షపాత పరిస్థితులను తెగుళ్లు, రసం పీల్చే పురుగులను తట్టుకొనే రకం అని తద్వారా ఎక్కువ దిగుబడులు పొందవచ్చన్నారు. వేరుశనగ పంటను అపరాలు, చిరుధాన్యాల పంటలలో అం తర పంటగా వేసుకోవడంతో పాటు విత్తనం నుంచి పంట కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం వలన అధిక దిగుబడి పొందవచ్చని తెలి పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బ్లెస్సీ, కేవీకే శాస్త్రవేత్తలు డా.కె.సాయి మహేశ్వరి, టి.మహేష్‌బాబు, ఎస్.మానస 20 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## రాగి జావ పంపిణీ ప్రారంభించిన ఎంఈవో

**కమలాపురం, మార్చి 21, ప్రభాతవార్త:**



కమలాపురం మండలం పెద్దచెప్పలి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో మంగళ వారం రాగి జావ పంపిణీ కార్య క్రమంలో కమలాపుం మండల విద్యా శాఖాధికారి జాఫర్ సాదిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రసిడెంట్ భారతి, సర్పంచ్ చంద్రలీలలు పాల్గొన్నారు.

## కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం

**ప్రొద్దుటూరు మార్చి 21, ప్రభాతవార్త**



ఉగాది సందర్భంగా కొని రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం త్రం నాలుగున్నర గంటలకు కొత్త పాడు రోడ్డులోని కొనిరెడ్డి ఆయిల్ మిల్ నందు కవిసమ్మేళనం ఏర్పాటు చేస్తు న్నట్లు కొనిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూజిల్లా నలు మూలల నుండి దాదాపు 50 మంది కవులకు సన్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉగాది పంచాంగ శ్రవణం చేయనున్నట్లు, కార్యక్రమంలో ప్రఖ్యాత కవి నరాల రామిరెడ్డి, చదువుల బాబు పాల్గొన్నారు.

## ఎరువుల నమూనాల సేకరణ

**జమ్మలమడుగు, మార్చి 21, ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలంలోని ఎరువుల దుకాణాల్లో మార్చి నెలకు కేటాయించిన ఎరువుల నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ప్రయోగశాలకు పంపిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం మార్చి నెలకు కేటాయించిన నమూనాలను ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో సేకరించినట్లు ఆయన తెలిపారు. రైతులకు నాణ్యమైన ఎరువులను సరఫరా చేయడం కోసం పరీక్షల నిమిత్తం ప్రతి నెలా ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నమూనాలను సేకరించి సంబంధిత ప్రయోగశాలకు పంపడం జరుగుతుందన్నారు. ఎరువుల నమూనాలు సేకరించి పంపడం వలన ఆయా ఎరువుల్లో ఉండవలసిన పోషకాలు సక్రమంగా ఉన్నాయా లేదా అలాగే నాణ్యత ప్రమాణాలు అన్ని సక్రమంగా ఉండేలా ప్రయోగశాలలో చేసి పరీక్షల్లో పరిశీలించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అనుమతి పొందిన వాటిని మాత్రమే దుకాణాల్లో విక్రయించాలని అలాగే అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లులు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. అనుమతి లేని వాటిని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే అమ్మాలని తెలిపారు. కాలం చెల్లిన మందులను దుకాణంలో ఉంచరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## పిల్లలకి రాగిజావ పంపిణీ

**కేవి.పల్లె, మార్చి 21 ప్రభాతవార్త:**



మండలంలోని గ్యారంపల్లె జడ్పీ హెచ్ ఎస్ నందు మంగళవారం నుంచి జగ నన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా వారంలో మూడు రోజులు రాగిజావ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఛైర్మన్ బాలకష్ణారెడ్డి మాట్లా దుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా పాఠశాల అభివద్ది మరియు పిల్లల ఆరోగ్యం గురించి పట్టించుకున్న ఏకైక ప్రభుత వ్ం ఏదైనా ఉంది అంటే అది వైఎస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జగనన్న గౌరవ పథకంలో భాగంగా ఈరోజు నుంచి ఇంకా మెరుగైన పోషకాహారాలు పిల్లలకు అందించే విధంగా ఈపథకాన్ని ప్రారంభించినందుకు ఈప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమం ద్వారా పిల్లలలో రక్తహీనతను తగ్గించడానికి ప్రభుత్వం రాగిజావ పంపినీ చేయనుంది. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ గజ్జల బాలకష్ణారెడ్డి, ఎంపీటీసీ సూర్యనారాయణరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం సుబ్రమణ్యం రెడ్డి, డాక్టర్ ఉదయ్‌కిరణ్, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై రైతులకు అవగాహన

**కేవి.పల్లె, మార్చి 21 ప్రభాతవార్త:**



మండలంలోని ఆర్‌బీకే నందు రైతులకు వివిధ పంటలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంలో మామిడిలో పండు ఈగ గురించి ఫ్రూట్ కవర్ గురించి దానివల్ల ఉపయోగాలు, మి ల్లెట్లు ఉపయోగాల గురించి తెలిపా రు. ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ 155261కు రైతులు పంటలలో వచ్చే అనుమాల ను తీర్చుకోవచ్చున్నారు. ఆర్‌బీకే చానల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఏడీఏ శ్రీకాంత్, ఆర్‌బీకే ఇన్‌చార్జి బిందు రైతులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

**వాల్మీకిపురం, మార్చి 21 ప్రభాతవార్త:**



ఓటరు కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పనిసరి అని స్థానిక తహశీల్దారు ఫిరోజ్‌ఖాన్ అన్నారు. మంగళవారం పట్టణంలో రెవెన్యూ సిబ్బంది పర్యటించి ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమాన్ని తహశీ ల్దారు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు తెలియ జేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అదికారులు సిబ్బంది

## క్షయవ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

**వాల్మీకిపురం, మార్చి 21 ప్రభాతవార్త:**



క్షయవ్యాధిని తొలిదశలోనే గుర్తించి సమీప ప్రభుత్వ వైద్యులను సంప్రదిస్తే వ్యాధి నివారణ మార్గం సులభతరం అవుతుందని టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో టీబీ ముక్తా బారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్షయ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహించి విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మెహరున్నీసా, ఉపాధ్యాయులు వైద్యసిబ్బంది నౌషాద్, పావని, మౌనిక , అమత, చంద్రకళ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన ఆరోగ్యం

**వాల్మీకిపురం, మార్చి 21ప్రభాతవార్త:**



ప్రభుత్వ బడుల్లో చదువుకునే నిరుపేద విద్యార్తులకు మెరుగైన ఆరోగ్యం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం అని జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, సర్పంచి గంగులమ్మలు అన్నారు. మంగళవారం స్థానిక బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు చింతల శివానందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డిలు మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యకరమైన వాతావరణంలో నాణ్యమైన రాగిజావను నిత్యం అందించడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**మైదుకూరు మార్చి 21, ప్రభాతవార్త**

మైదుకూరు పట్టణ సమీపంలోని నంద్యాల రోడ్డులో గల కేసీ కెనాల్ లొ మంగళవారం గుర్తుతెలియని శవం లభించింది.. కాలువలొ గడ్డిలో ఇర్రుకున్న శవంను స్థానికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు శవం వద్దకు వచ్చి మగవ్యక్తి గా గుర్తించారు.ఇతని వయస్సు సుమారు 45సంవత్సరములు ఉండవవచ్చునని ఇతని హత్య నా లేక ప్రమాదమా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మైదుకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## నైపుణ్యాభివద్ది సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

**పీలేరు,మార్చి 21 ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివద్ది సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో మినీ జాబ్‌మేళాల నిర్వహించడం జరిగింది. ఈజాబ్‌మేళాలో కంపెనీలు పాల్గొన్నాయి. కంపెనీ ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలో 43 మంది హాజరు కాగా 17 మంది సెలెక్టు అయ్యారు. సెలెక్టు అయిన అభ్యర్థులని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ఎం.సుధాకర్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో డీఈఓ రమణ, ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంటు అధికారి వెంకటేష్ , స్కిల్ కోఆర్డినేటర్ హరీష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ముద్దనూరులో చోరీ

**ముద్దనూరు మార్చి 21, ప్రభాతవార్త**



ముద్దనూరు పట్టణం, వెంకట రెడ్డి కాలనీలోని ఇంటిలో చోరీ జరిగింది.క్లూస్ టీం అధికారులు ఇక్కడి కి విచ్చేసి పరిశీలించారు. ముద్ద నూరు ఎస్సై చంద్రమోహన్ తెలిపిన సమా చారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ముద్దనూరు పట్టణంలోని వెంకటరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న సురేష్, ఉగాది పండుగకై సోమవారం తన ఇంటికి తాళం వేసి, అత్తగారి ఊరైన జమ్మలమడుగుకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. మంగళవారం ఉద యం సురేష్ తల్లి ఇంటి వద్దకు వెళ్లి చూడగా వాకిలి బీగం పొలగొట్టబడి, ఉండడాన్ని గమనించి తన కొడుకు సమాచారం అందించింది. దీంతో తన కుమారుడు సురేష్ ఇంటి వద్దకు వచ్చి చూడగా బీరువాలో ఉన్న 60 వేల రూపాయల నగదు చోరీ గురి అయినట్లు గుర్తించాడు.దుండగులు వాకిలికి వేసిన బీగాన్ని పగలగొట్టి, బీరువాను తెరచి, 60 వేల రూపాయల నగదును దొంగిలించారని బాధితుడు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముద్దనూరు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## విద్యార్థులకు రాగిజావ పంపిణీ

**మైదుకూరు మార్చి 21, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేయా లని ఏపీ సర్కార్ నిర్ణయించిందని. మంగళవారం మైదుకూరులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా ర్థులకు రాగిజావ పంపిణీ చేశారు. అనంతరం ఎం‌ఈఓ పద్మలత మాట్లా డుతూ పిల్లలకు పోషకాహారాన్ని అందిం చాలని నిర్ణయంతో సీఎం జగన్ ప్రతి పాఠశాలలో వారానికి మూడు రోజులు రాగి జావా నువ్వు అందిం చాలని తెలిపారని అందుకుగాను మంగళవారం మైదుకూరు మండల పరిధిలోని అన్ని గవర్నమెంట్ స్కూళ్లకు రాగి జావా అందించడం జరిగిందన్నారు. చిన్నా రుల పోషకాహార లోప నివారణకు జగనన్న గోరు ముద్ద పథకంలో భాగంగా రోజు స్కూల్ పిల్లలకు ఉదయం పూట రాగి జావ అందించనున్నామని వారం లో మూడు రోజుల పాటు ఈ రాగిజావ అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమములో కులాయమ్మ. మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచినూరు చంద్ర. జడ్పీహెచ్ హై స్కూల్ హెడ్ మాస్టర్ నాగలక్ష్మి. బాల గంగాధర్, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలింపు : సిపిఐ

**కేవి.పల్లె,మార్చి 21ప్రభాతవార్త:**

మండలంలోని రాయచోటి-పీలేరు జాతీయ రహదారికి ఇరువైపుల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనధికారికంగా లేఅవుట్లను వేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న రియల్టర్లపై చర్యలు తీస కోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు సాంబశివ మంగళవారం ఓ ప్రకటన లో డిమాండుచేశారు. అనుమతులు లే కుండా మట్టిని తవ్వి తరలిస్తున్నవారిపై కేసులు నమోదుచేయాలని డిమాండు చేశారు.

**SURNAME CHANGE**

jareena begam khan w/o Pathan Nayab Rasool Khan (late) D.no. 7/3618,Srinivasanagar,produttur, YSR (Dist) A.P., people called me my nameby both names namely Pathan jareena begam khan alias jareena begam khan I am known and called has Pathan Jareena khan begam our friends reletives and neighbours. Called above Name.

**పీలేరు గ్రామ పంచాయతి వేలపు నోటిఫికేషన్**

**రె.క.నెం. 06/2023** **తేది 21-03-2023**

### బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పీలేరు గ్రామ పంచాయతికి చెందిన 1) వారపు సంత 2) దినసరి కూరగాయల మార్కెట్లు 3) ప్రైవేటు బస్టాండు (ఏపిఎస్ఆర్‌టిసి మినహా) 4) జంతు వధశాలలు 2023- 2024 సంవత్సరమునకు అనగా 01-04-2023 నుండి 31-03-2023 వ॥కు ఒక సంవత్సర కాలము వరకు రుసుము వసూలు చేసుకొనుటకు హక్కును తేది : 28-03-2023 మంగళవారం ఉదయం 10-30 గంటలకు పీలేరు గ్రామ పంచాయతి కార్యాలయము ఆవరణములో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము వేయబడును. వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన వివరముల మేరకు దరావత్తు మరియు సాల్వేన్సీ హాజరు పరచి వేలము నందు పాల్గొనవలెను.

| వరుస సంఖ్య | వనరుల వివరములు | చెల్లించవలసిన డిపాజిట్లు | సాల్వేన్సీ ధృవపత్రము | సాల్వేన్సీ లేనివారు చెల్లించవలసిన డిపాజిట్లు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | వారపు సంత | 3,00,000-00 | 3,00,000-00 | 6,00,000-00 |
| 2. | దినసరి మార్కెట్ (మంగళవారము మినహాయించి) | 1,00,000-00 | 1,00,000-00 | 2,00,000-00 |
| 3. | ప్రైవేటు బస్టాండు (ఏపిఎస్ఆర్‌టిసి మినహా) | 1,00.000-00 | 1,00. 000-00 | 2,00,000-00 |
| 4. | జంతు వధశాల, మాంసపు అంగళ్లు | 50,000-00 | 50,000-00 | 1,00,000-00 |

**వేలపు షరతులు:**

1) వేలము నందు పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీకి ఎలాంటి బాకీలు ఉండరాదు
2) వేలము ధరావత్తు చెల్లించని వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు
3) 2023-2024 సంవత్సరమునకు వేలపు నోటిఫికేషన్ ప్రకారము పాటించవలసిన సూచనల మేరకు హెచ్చుపాటగా నిలిచిన గుత్తదారుడు, హెచ్చుపాట పూర్తీ మొత్తమును (07) ఏడు రోజుల లోపల చెల్లించవలెయును. అట్లు చెల్లించని యెడల చెల్లించిన ధరావత్తు మొత్తము గ్రామ పంచాయతీకి దండుగ క్రింద జమ చేసుకొని రెండవ పాటదారునికి అదే నిబంధనలతో ఖాయ పరచబడును లేక మరు వేలము వేయబడును.
4) సాల్వేన్సీ ధృవపత్రము లేని వారు చెల్లించవలసిన డిపాజిట్లుకు రెట్టింపు ధరావ్తును చెల్లించి వేలము నందు పాల్గొనవచ్చును.
5) వేలము పంచాయతి కార్యదర్శి గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును.
6) వేలము రద్దు పరచుటకు గాని లేక వాయిదా వేయుటకు గాని వేలము వేయు అధికారికి పూర్తి అధికారము కలదు.
7) మిగతా వివరములు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకోనవచ్చును.

గమనిక : 1. డిపాజిట్లును పంచాయతి సెక్రటరి, గ్రామ పంచాయతి పీలేరు వారి పేరున బ్యాంకు డి.డి./చెక్కు ద్వారా మాత్రమే స్వీకరించబడును. నగదు స్వీకరించబడదు.
2. వేలపు పాట మొత్తముపై 3 స్టాంపు డ్యూటి తప్పనిసరిగా చెల్లించవలెయును.

శ్రీ కె. రెడ్డి ప్రసాద్
పంచాయతీ కార్యదర్శి (పూ.అ.బా)
గ్రామ పంచాయతి, పీలేరు.

శ్రీ డా॥ షేక్ హబీబ్ భాష
మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, పీలేరు.
జిల్లా పంచాయతి రాజ్ అధ్యక్షులు
జిల్లా అభివృద్ధి సలహా మండలి సభ్యులు




## విద్యార్థుల ఆరోగ్యంపై జగనన్న ప్రత్యేక దృష్టి

**– మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణ రెడ్డి**

**బ్రహ్మంగారి మఠం, మార్చి 21 ప్రభాతవార్త :**



జగనన్న ప్రభుత్వం ద్వారా గోరుముద్ద కార్యక్ర మంలో భాగంగా మంగళవారం నుండి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం కొరకు రాగి జావా పంపిణీ చేయడం జరిగిందని గోవిందమాంబ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం విద్యార్థులకు ప్రభుత్వం ప్రారంభించిన రాగి జావా పంపిణీ చేశారు. అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో వెంగముని రెడ్డి, ఎంఈవో పుల్లయ్య, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి పర్యవేక్షణలో మండల అధ్యక్షులు చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి ద్వారా రాగి జావాను విద్యా ర్థులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 3 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులలో పౌష్టికాహార లోపాన్ని, రక్త హీనతను తగ్గించే ప్రయత్నంలో మధ్యాహ్న భోజన పథకంలో జగనన్న గోరుముద్ద మెనూ నందు రాగిజావాను చేర్చడం జరిగిందన్నారు.

## ఓటరుకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి

**దువ్వూరు, మార్చి 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని బీఎల్ఓలు ప్రతి ఓటరుకు ఆధార్ కార్డు నంబరును అనుసంధానం చేయాలని మండల తహసీల్దారు రమాకుమారి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బీఎల్ఓలుగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఇందులో తహసీల్దారు మాట్లాడుతూ మండలంలో 39,624 మంది ఓటర్లు ఉండగా వారిలో 34,244 మంది ఆధార్ అనుసంధానం పూర్తయిందన్నారు. ఇప్పటి వరకు 87% ఆధార్ నంబర్లను సేకరించి ఓటరు కార్డులకు అనుసంధానం చేశారన్నారు. ఇంకా మండలంలో 5380 మంది ఓటర్లు ఆధార్ కార్డుకు అనుసంధానం చేసుకోలేదని వారి ఆధార్ నెంబర్లను వారం లోపు సేకరించి 95% పైగా ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ఓటరుకు ఆధార్ అనుసంధానంపై సమీక్షలుంటాయని అందువల్ల కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

## శ్రీకోదండ రామాలయంలో వసంత నవరాత్రులు

**కడప కార్పోరేషన్, మార్చి 21, ప్రభాతవార్త:**

కడప హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో నేటి నుంచి వసంత నవరాత్రులు ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్త దేసు వెంకటరెడ్డి తెలిపారు. 22న బుధవారం సాయంత్రం 6.30 గంటలకు వేద పండితులు చక్రవర్తుల నాగాంజనేయ శర్మ పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. 23న ఉదయం 9 గంటలకు పెద్దలకు రామాయణంపై క్విజ్ పోటీలు, సాయంత్రం 6.30 గంటలకు రామాయణ రచనా కవుల సమ్మేళనం ఉంటుందని చెప్పారు. 24న ఉదయం పెద్దలకు రామాయణ వస్తువుల ధారణ శక్తి పోటీలు, సాయంత్రం రామాయణ భక్తి సంగీతలహరి నిర్వహిస్తున్నామన్నారు. 25న ఉదయం మహిళలకు సాంప్రదాయ వంటల పోటీలు, సాయంత్రం కోదండ రామాలయం కుటుంబ సభ్యులకు మహిళా మూర్తులచే రమణీ రామాయణం ఉంటుందన్నారు. 26న ఉదయం రామాయణం నాకు ఎందుకు నచ్చింది, బాల బాలికలకు వకృత్వ పోటీలు, సాయంత్రం బాల బాలికలకు వేషధారణ పోటీలు, 27న బాల బాలికలకు రామాయణంపై క్విజ్, 28న మహిళలకు సరదా ఆటల పోటీలు, రామాయణంలో నాకు నచ్చిన సన్నివేశంపై పెద్దలకు వకృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. 27 నుంచి 29 వరకు రోజూ సాయంత్రం 6.30 గంటలకు చిన్మయా మిషన్ అధ్యక్షులు తురియానంద సరస్వతి శ్రీమద్ రామాయణ ప్రవచనం చేస్తారన్నారు. 30న గురువారం ఉదయం 10 గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. మధ్యాహ్నం భోజనం, సాయంత్రం 4 గంటలకు గ్రామోత్సవం, 31న శుక్రవారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీసీతారాముల పట్టాభిషేకం, రాత్రి 9 గంటలకు పవళింపుసేవ ఉంటుందన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

**– 15 కేసులు నమోదు**

**సిద్దవటం, మార్చి 21, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన సిద్దవటం పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం సాయంత్రం ఎస్సై తులసీ నాగప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టడం జరిగింది. రికార్డులు, లైసెన్సులు లేని వాహనాలకు 15 కేసులు నమోదు చేసి రూ.2025 జరిమానా విధించడం జరిగిందని ఎస్సై ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు, బండి రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం పోలీసులు పాల్గొన్నారు.

## మొక్కలు లేనిదే మానవ మనుగడ లేదు

**వేంపల్లె, మార్చి 21, ప్రభాతవార్త :**



మొక్కలు లేనిదే మానవ మనుగడ లేదని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ 2013లో మార్చి 21ని ప్రపంచ అటవీ దినోత్సవంగా ఐక్యరాజ్యసమితికి చెందిన యునెస్కో ప్రకటించిందన్నారు. అడవులు, చెట్ల ఆవశ్యకత తెలియజేయడమే దీని ముఖ్యఉద్దేశమన్నారు. ప్రస్తుతం వాతావరణ కాలుష్యం ఎక్కువ కావడం, అడవులు, చెట్ల సంఖ్య తగ్గడంతో ఓజోన్ పొర దెబ్బతింటోందన్నారు. ప్రతి ఒక్కరు వీలైనన్ని చోట్ల మొక్కలు నాటి సంరక్షించాలన్నారు.

## విద్యార్థులకు రాగిజావా పంపిణీ

**పులివెందుల రూరల్, మార్చి 21, ప్రభాతవార్త :**



విద్యార్థులకు రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం మెరుగు పడేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. జగనన్న గోరుముద్దలో ఇచ్చే పౌష్టికాహారాలకు అదనంగా పిల్లలకు రాగిజావాను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిప్పర్, ఆటో ఢీ - నలుగురికి గాయాలు

**సిద్దవటం, మార్చి 21, ప్రభాతవార్త:**



సిద్దవటం మండలం జంగాలపల్లి వద్ద టిప్పర్, ఆటో ఎదురెదురుగా ఢీకొనడం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న లక్ష్మమ్మ, ఓబులమ్మ, సుజాత, అమ్ములు అనే నలుగురికి గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని పోలీసులు చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై తులసీ నాగప్రసాద్ ప్రమాదం జరిగిన స్థలానికి చేరుకొని టిప్పర్ డ్రైవరును అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు

**సంబేపల్లి, మార్చి 21ప్రభాతవార్త:**



సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మంగళవారం ఉదయం పదవ తరగతి విద్యార్థుల వీడో ్కలు వేడుకలు ఉల్లాసంగా, ఉత్సాహంగా జ రిగాయి. ఈ సందర్భంగా ఏ ర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్య త్‌కు మొదటిమెట్టు పదవ తరగతి అన్నారు. విదా ్యర్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించి న సాంస్కృతిక కార్య క్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠ శాల విద్యాకమిటీ ఛైర్మెన్ బుజ్జిరెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్ర, విశ్రాంత ఎం ఈవో రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని

## కెసిపి ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం

**కలెక్టర్ విజయరామరాజు, ఎమ్మెల్యే రాచమల్లు, జేసి సాయికాంత్‌వర్మ**

**ప్రొద్దుటూరు, మార్చి 21, ప్రభాతవార్త:**



గత 15 ఏళ్లుగా కెసిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని కలెక్టర్ విజయ రామారాజు ప్రొద్దుటూరు, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి,జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మలు కొనియాడారు. మంగళవారం స్థానిక కేసి పుల్లయ్య ఎస్టేట్స్‌లో నిర్వహించిన కేసి పుల్లయ్య ఏకాదశమ స్మారకోత్సవ సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం కెసిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు ప్రతిభను గుర్తించి పలు అవార్డులతో వారిని గౌరవించడమే కాకుండా చదువుకునేందుకు ఎంతో మంది విద్యార్థులకు ఉత్సాహకాలు అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేసి పుల్లయ్య ఫౌండేషన్ ఛైర్మన్ అనిల్ కుమార్‌కు వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ నిజాయితీతో నిబద్ధతతో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ గా దేశంలోనే మంచి పేరు తెచ్చుకున్న కెపిసి ప్రాజెక్ట్స్ ఛైర్మన్ అనిల్‌కుమార్ తన తండ్రి జ్ఞాపకార్థం చేస్తున్న సేవా కార్యక్రమాలు మనందరికీ స్ఫూర్తిదాయమన్నారు. పలు రంగాలలో ప్రతిభావంతులైన వారిని గుర్తించి సేవారత్న విద్యారత్న కళారత్న హరితరత్న అవార్డుల పేరుతో వారిని గౌరవించడం అభినందనీయమన్నారు. ప్రతిఒక్కరూ మానవత్వం విలువలతో సామాజిక స్పృహ కలిగి ఉన్నప్పుడే ప్రకాశింప బడతారన్నారు. జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ అవార్డు గ్రహీత లకు అభినందనలు తెలిపారు. ముందుగా కెసిపి ఫౌండేషన్ ఛైర్మన్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా తన తండ్రి కేసి పుల్లయ్య బిల్డింగ్ కాంట్రాక్టర్‌గా సేవలందిస్తూ సంపాదించిన డబ్బులో కొంత భాగం సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆశయాన్ని కేసి పుల్లయ్య ఫౌండేషన్ ద్వారా నిర్వహించడం సంతోషకరమన్నారు 2008లో స్థాపించి అప్పటినుండి కేసి పుల్లయ్య స్మారక జాతీయ పురస్కారాలు అందిస్తున్నామన్నారు. ఈ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తన ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేసి పుల్లయ్య స్మారక జాతీయ పురస్కార గ్రహీతలైన మేఘాలయ కు చెందిన సేవారత్న అవార్డు గ్రహీత హసీనా ఖర్జీ, విద్యారత్న అవార్డు గ్రహీత కేరళకు చెందిన శ్రీకుట్టి సమిత కళా రత్న అవార్డు గ్రహీత పూణేకు చెందిన భీమ్ కుమార్ కర్కి హరిత రత్న అవార్డు గ్రహీత అనంతపురం కు చెందిన కళ్యాణ్ అక్కిపెద్దిలకు ప్రోత్సాహసంతోపాటు ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించారుకార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.

## రేగడిపల్లె గ్రామస్థులతో ఆర్డీవో సమావేశం

**కొండాపురం, మార్చి 21, ప్రభాతవార్త :**



గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామమైన రేగడిపల్లె గ్రామస్థులతో జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు మంగళవారం జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముంపు గ్రామమైన రేగడిపల్లె గ్రామంలో 174మంది ఓటీఎస్ కింద డబ్బులు ఇచ్చామని, మిగతా 102మంది పునరావాసం కోరుకున్నారని, వారు కూడా ఓటీఎస్ తీసుకోవాలని ఆర్డీవో కోరారు. పునరావాసం కావాలంటే భూమి కొనుగోలు కానీ, మౌళిక వసతులలో అరకొర ఆలస్యం అవుతుందని, ఓటీఎస్ తీసుకుంటే బాగుంటుందని సలహా ఇచ్చారు. రేగడిపల్లె గ్రామస్థులు మాకు ఎట్టి పరిస్థితుల్లో పునరావాసమే కావాలని మాకు ఓటీఎస్ వద్దని వారు ఆర్డీవోకు తెలిపారు. మీ వినతికి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో తహసీల్దారు శోభన్‌బాబు, రేగడిపల్లె గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య హైస్కూల్‌లో ఉగాది సంబరాలు

**వేంపల్లె, మార్చి 21, ప్రభాతవార్త :**



వేంపల్లె శ్రీచైతన్య హై స్కూల్‌లో మంగళవారం ముందస్తు ఉగాదిసంబరాలు నిర్వహించినట్లు కరస్పాం డెంట్ చక్రపాణిరెడ్డి తెలిపా రు. విద్యార్థులకు, తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు, విలేకర్లకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగువారు జరుపుకునే పండుగ లలో ఒకటన్నారు. పండుగ విశిష్టతను, పంచాంగ శ్రవణం గురించి తెలిపారు.

## రాగి జావను ప్రారంభించిన వ్యవసాయ సలహాదారుడు

**దువ్వూరు, మార్చి 21, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హైస్కూలులో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రారంభించిన ఉదయం పూట రాగి జావ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న గోరుముద్దలో భాగంగా మంచి పౌష్టికాహారం అయిన రాగి జావను ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకోసం ఏటా రూ.86 కోట్లను ఖర్చు చేస్తున్నారని దీని వల్ల విద్యార్థుల్లో మంచి పౌష్టికా హారం అందుతుందన్నారు.విద్యార్థులకు అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో హెచ్ఎం అహల్యాబాయి, పీఈటీ శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సిరి ధాన్యాలు ఉపయోగించాలి

**- సూపర్వైజర్ సుగుణ**

**రాయచోటి టౌన్, మార్చి 21ప్రభాతవార్త:**



ప్రజలందరూ వయస్సుతో సంబంధం లేకుండా చిరుధాన్యాలు ఉపయోగించాలని ఆరోగ్యంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుగుణ కోరారు. రాయచోటి పట్టణంలో మాసో ఎటలో ఒకటిరెండు సార్లు సచివాలయాల్లో పోశం పక్వాడ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో ప్రజలు చిరుధాన్యాలైన రాగులు, సొద్దలు, జొన్నలు, కొర్ర ఉపయోగించడం వల్ల వారందరికీ ఆరోగ్యం బాగుండేదని ఆమె తెలిపారు. ప్రస్తుతం ప్రజలు చిరుధాన్యాలు పక్కనపెట్టి బర్గర్లు, పిజ్జాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లపై ఆధారపడి అనారోగ్యం పాలవుతున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా ప్రజలందరూ చిరుధాన్యాలు ఉపయోగించి ఆరోగ్యండా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం పోలీసు అంగన్వాడీ కార్యకర్తలు, ఇందిరమ్మ ఆశ్విని దీప్తి, ఈర్షద్, అరుణ, నాగ, సుధ తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలు

**బద్వేలు అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త :**



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని ముందస్తుగా సురేంద్ర నగర్‌లో ఉండే భాష్యం ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఉగాది వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ కుంచాల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగువారు ప్రధానంగా జరుపుకునే పండుగలలో ఉగాదికి అగ్ర స్థానం ఉందని, తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమయ్యేది ఈ రోజు నుండి ఉగాది హిందూ పంచాంగం ప్రకారం ఏటా చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండుగను జరుపుకుంటారన్నారు. వసంత కాలంలో ఈ ఉగాది పండుగ నాడు అందరూ ఉదయాన్ని నిద్రలేచి ఇంటి గుమ్మానికి మామిడి తోరణాలు కట్టి ముగ్గులు వేసి ఆనందిస్తూ ఈ రోజు ముఖ్యమైన వంటకం పచ్చడి షడ్రుచుల సమ్మేళంగా తయారుచేసి ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని, అనంతరం ఉగాది పండుగను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య, ప్రధానోపాధ్యాయులు ఆసిఫ్ బాష మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జయసుబ్బారెడ్డి, రంగయ్య, ప్రసన్న, కస్తూరి, నారాయణ, ప్రసన్న కుమార్, మాధవి, శ్వేత, ఫాతిమా, భవాని, వెంకట సుబ్బమ్మ, రాణి, చంద్రకళ, సుధా, గౌరీతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్నమాచార్యలో ఏప్రిల్ 3,4న సిజిఆర్ టాలెంట్‌మీట్

**రాజంపేట అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త**



స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 3, 4 తేదీల్లో సిజిఆర్ టాలెంట్‌మీట్-23 నిర్వహిస్తున్నట్లు ఎఐటిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి తెలిపారు. మంగళవారం టాలెంట్‌మీట్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. టాలెంట్‌మీట్‌లో టెక్నికల్ సింపోజియం, ప్రాజెక్టు ఎక్స్‌పో, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఈవెంట్స్, స్పాట్ ఈవెంట్స్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో వ్యక్తిగత నైపుణ్యం పెరుగుతుందన్నారు. అన్ని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఎఓ నూకా సుబ్బారెడ్డి, డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఎం.పద్మలలిత, ప్లేస్‌మెంట్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అండర్‌బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలి

**బిజెపి డిమాండ్**

**రాజంపేట అర్బన్, మార్చి 21 ప్రభాతవార్త**



అసంపూర్తిగా ఉన్న రాజంపేట రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరగా పూర్తి చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. మంగళవారం బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నేతలు సబ్‌కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్లారు. సబ్‌కలెక్టర్ లేకపోవడంతో కార్యాలయ ఎఓ శిరీషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైల్వే అండర్‌బ్రిడ్జిని పూర్తిచేసి రెండేళ్లు అయ్యిందన్నారు. ఆ తర్వాత రైల్వేట్రాక్‌కు ఇరువైపులా అప్రోచ్‌రోడ్డు పనులను రెండేళ్లు కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయకపోవడం శోచణీయమన్నారు. స్థానిక ప్రజాప్రతిని ధులు పట్టించుకోకపోవడం శోచణీయమన్నారు. రెవెన్యూ, మున్సిపాలిటి, ఆర్అండ్‌బి అధికారులు కనీసం అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగేందుకు చొరవ కూడా చూపడంలేదని విమర్శించారు. దీనివల్ల వేలాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇకనైనా అధికారపార్టీ నేతలు స్పందించి రైల్వేఅండర్‌బ్రిడ్జి పనులు చేపట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమం చేపడ తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి ఒబిసిమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షు లు పట్టుపోగుల ఆదినారాయణ, మహిళామోర్చ జిల్లా అధ్యక్షురాలు బి.సుభద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు, పట్టణ కార్యదర్శి పి.రమణ, ఉపాధ్యక్షుడు మాకం రవి, ఉపాధ్యక్షుడు రేణుప్రసాద్ పాల్గొన్నారు.

## చిరుదాన్యాలతో ఆరోగ్యం

**పుల్లంపేట, మార్చి 21 ప్రభాతవార్త**



రాబోవు కాలంలో చిరుదాన్యాలతోనే ఆరోగ్యం పెంపొందించుకోవచ్చునని మండల సూపర్వైజర్ మణెమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని దేవసముద్రం అంగన్వాడి సెంటర్‌లో చిరుదాన్యాల ప్రాముఖ్యత, పోషణ పక్వాడ కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈనెల 20 నుంచి వచ్చే నెల 3వ తేది వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. గర్భవతులకు, బాలింతలకు, మహిళలకు రాగులు, సజ్జలు, గోదుమలు, కొర్రలు, పెసలు, మినుములు, ఉలవలు తదితర చిరుదాన్యాలతో వంటలు, పోషక విలువల గురించి ఆమె తెలియజెప్పారు. ప్రతిరోజు చిరుదాన్యాలతో ఆహారం చేర్చి తీసుకోవాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కూడినవి చిరుదాన్యాలు అన్నారు. మొలకెత్తించిన ధాన్యాలు తీసుకోవాలని ఆమె తెలియజేశారు. శారీరకంగా, మానసికంగా, బలంగా ఉండడానికి చిరుదాన్యాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కాలంలో పిజ్జాలు, బర్గర్‌లకు అలవాటుపడి చాలామంది అనారోగ్యాలను కొని తెచ్చుకుంటున్నారు. వాటిని తగ్గించుకొని చిరుదాన్యాలను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్‌వైజర్‌లు, కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆటవీ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు

**ఒంటిమిట్టమార్చి21ప్రబాతవార్త:**



ప్రపంచ ఆటవీ దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని మంటపంపల్లి ఉన్నత పాఠశాలలో ఫారెస్టు ఆదికారులు విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపోందిన విద్యార్దులకు బహుమతును పంఫిణి చేశారు. పాఠశాల ప్రాదానోపాద్యాయుడు ప్రబాకర్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆడవులను సంరక్షంచాలని తెలిపారు. ఆడవులను తగలబెడితే వన్య మృగాలకు హాని జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు, ఫారెస్టు ఆదికారులు విద్యార్దులు పాల్గోన్నారు.

## జగనన్న గోరుముద్ద పటిష్ఠంగా అమలవుతుంది

**– సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ**

**బద్వేలు, మార్చి 21 ప్రభాతవార్త :**



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్ద పథకం ప్రతిష్ఠాత్మకంగా అమలు జరుగుతుందని రాష్ట్ర సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, వైసీపీ గిద్దలూరు నియోజకవర్గ పరిశీలకులు బంగారు శీనయ్య అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగి జావా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు కోడిగుడ్లు, చిక్కీ లాంటివి అందించి ప్రొటీన్, విటమిన్లు ఉండేలా పదార్థాలను తయారుచేసి పిల్లలకు అందించి పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందన్నారు. పులిహోరా, రైస్, కిచిడీ, పొంగలి లాంటి రుచికరమైన ఆహార పదార్థాలను విద్యార్థులకు జగనన్న గోరుముద్ద ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ఈ రోజు నుండి జగనన్న సంవత్సరానికి 86 కోట్ల రూపాయలు ఖర్చుతో రాగి జావా పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి సోమ, బుధ, శుక్రవారాలలో 1 నుండి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు రాగి జావా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

















